# <u>ఇన్‌ఫార్మల్ నోట్</u>

తేది.18.06.2018.

## <u>పాపను క్షేమంగా అప్పజెప్పిన పోలీస్ శాఖకు రుణపడి ఉంటాను</u>

ది.17.06.2018న ఉదయం విజయనగరం జిల్లాకు చెందిన పైడిరాజు మరియు శ్రీదేవి దంపతులు విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనానికి రాగా అక్కడ వారి పాప నవ్యశ్రీ అనే చిన్నారి తప్పిపోయిన విషయం విధితమే. జరిగిన సంఘటనపై వెంటనే స్పందించిన విజయవాడ నగర పోలీస్ శాఖ పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై ఆధునికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సీసీ టివి కేమేరా దృశ్యాలను పరిశీలించడంతో పాటు సంప్రదాయ పద్దతులను ఉపయోగించి పలు కోణాల్లో పరిశోధించి తప్పిపోయిన పాపను గంటల వ్యవధిలోనే నర్సరావుపేటలోని గుర్తించి చిన్నారిని తల్లిదండ్రుల చెంతకు క్షేమంగా చేర్చడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.18.06.2018న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారిని కలసిన చిన్నారి నవ్యశ్రీ తల్లిదండ్రులైన పైడిరాజు మరియు శ్రీదేవి దంపతులు తప్పిపోయిన తమ పాప ఇక దొరకదని ఆశలు వదులుకున్న తరుణంలో పాపను పోలీసు వారు తమకు అప్పజెప్పారని ఆనందాన్ని వ్యక్తం చేసి పోలీసు వారికి ధన్యవాధాలు తెలపడానికి పోలీసు కమీషనర్ కార్యాలయములో పోలీసు కమీషనర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మీడియతో పాట్లాడుతూ తమ పాప తమకు దొరకదని అనుకున్నామని కాని, విజయవాడ పోలీసు శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాగా కష్టపడి తమ పాపను తమకి అప్పగించారని. వారు సదా పోలీసు శాఖకు ఋణపడి ఉంటామని అని అన్నారు. వీరితో పాటుగా వీరి బంధువులు కూడా మర్యాదపూర్వకముగా కమీషనర్ గారిని కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.

-- xx --